VEGA
JEWELLERS
దివిలోనైనా... భువిలోనైనా.. వేగ తోడుంటే
వివాహం వైభోగం అవుతుంది.
ఆంధ్రప్రదేశ్ | తెలంగాణ | USA
follow us vegajewellers

కలం కౌంటర్
KALAM COUNTER TELUGU DAILY
తెలుగు దినపత్రిక
సంపుటి : 9 సంచిక : 99
పేజీలు : 4 వెల రూ.4/-
Circulated by : Krishna, Guntur, Prakasam, Nellore, West Godavari, Khammam, Hyderabad, Chittor
శనివారం 23 ఆగష్టు 2025

# సాస్కి కింద అదనంగా రూ.5,000 కోట్లు కేటాయించండి

**-ఢిల్లీ పర్యటనలో కేంద్ర ఆర్థికమంత్రిని కోరిన ముఖ్యమంత్రి చంద్రబాబు**




**అమరావతి,కలంకౌంటర్ :** ఢిల్లీ వెళ్లిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌ను కలిశారు. రాష్ట్రంలో చేపట్టే పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆర్థిక సహాయం అందించవలసిందిగా కేంద్ర ఆర్థికమంత్రిని ముఖ్యమంత్రి కోరారు. ఆంధ్రప్రదేశ్‌కు ఇప్పటివరకు ప్రత్యేక మూలధన పెట్టుబడి సహాయం (SASCI-Special Assistance to States for Capital Investment) పథకం కింద రూ. 2,010 కోట్లు లభించాయని తెలిపారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న మూలధన ప్రాజెక్టుల కోసం అదనంగా రూ. 5,000 కోట్లు కేటాయించాలని వినతి పత్రం సమర్పించారు. అలాగే 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన సింగిల్ నోడల్ ఏజెన్సీ (SNA Sparsh) ప్రోత్సాహక పథకం మార్గదర్శకాల ప్రకారం రూ. 250 కోట్ల విడుదలకు రాష్ట్ర ప్రభుత్వం పంపిన ప్రతిపాదనలపై తగు ఉత్తర్వులు ఇవ్వాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. తూర్పు ప్రాంత రాష్ట్రాల సమగ్రాభివృద్ధి కోసం కేంద్రం ప్రకటించిన పూర్వోదయ పథకాన్ని స్వాగతిస్తున్నామని చెప్పిన ముఖ్యమంత్రి...ఈ పథకం ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రయోజనం పొందగలదని తెలిపారు. దీని విధివిధానాలు రూపొందించి త్వరగా ఈ పథకాన్ని అమల్లో తేవాలని ముఖ్యమంత్రి కోరారు.

# దేశానికే ఆదర్శంగా ఏపీ 'నైపుణ్యం పోర్టల్': నారా లోకేశ్

- యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేందుకు నైపుణ్యం పోర్టల్
- పరిశ్రమల అవసరాలకు, యువత నైపుణ్యాలకు మధ్య వారధిగా పోర్టల్ ఉండాలన్న లోకేశ్
- దృష్టి లోపం ఉన్న విద్యార్థులకు ఇంటర్ లో ఎంపీసీ, బైపీసీకి అనుమతించాలని ఆదేశం

**అమరావతి,కలంకౌంటర్ :** రాష్ట్రంలో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేందుకు ప్రభుత్వం తీసుకొస్తున్న 'నైపుణ్యం పోర్టల్'ను దేశానికే ఆదర్శంగా నిలిచేలా రూపొందించాలని ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అధికారులను ఆదేశించారు. పరిశ్రమల అవసరాలకు, యువత నైపుణ్యాలకు మధ్య వారధిగా ఈ పోర్టల్ పనిచేయాలని ఆయన స్పష్టం చేశారు. ఉండవల్లిలోని తన నివాసంలో నైపుణ్య అభివృద్ధి శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఈ కీలక ఆదేశాలు జారీ చేశారు. సెప్టెంబర్ నెలలో ఈ పోర్టల్‌ను ప్రారంభించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని లోకేశ్ సూచించారు. ఈ సందర్భంగా అధికారులు పోర్టల్ పనితీరు, దాని లక్ష్యాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం మంత్రి పోర్టల్ డెమోను పరిశీలించారు. దేశంలో మరెక్కడా ఇలాంటి సమగ్రమైన పోర్టల్ లేదని ఆయన ప్రశంసించారు. ప్రధానమంత్రి ఇంటర్న్‌షిప్ స్కీమ్‌తో 'నైపుణ్యం పోర్టల్'ను అనుసంధానించాలని ఆయన అధికారులకు సూచనలు చేశారు. ఈ పోర్టల్ ద్వారా రాష్ట్రంలోని నైపుణ్య కేంద్రాలు, న్యాక్, సీడాప్‌లను ఒకే వేదికపైకి తీసుకువస్తున్నట్లు అధికారులు తెలిపారు. దీని ద్వారా ఏటా సుమారు 50 వేల మంది యువతకు వివిధ రంగాల్లో శిక్షణ ఇచ్చేందుకు వీలు కలుగుతుందని వివరించారు. ఇప్పటికే 36 రంగాలకు సంబంధించి 3 వేలకు పైగా జాబ్ కేటగిరీలను పోర్టల్‌లో నమోదు చేసినట్లు వారు పేర్కొన్నారు.



ఇదే సమావేశంలో మంత్రి నారా లోకేశ్ మరో ముఖ్యమైన నిర్ణయం తీసుకున్నారు. దృష్టి లోపం ఉన్న విద్యార్థులు ఇంటర్మీడియట్‌లో ఎంపీసీ, బైపీసీ వంటి సైన్స్ గ్రూపుల్లో చేరేందుకు అనుమతి మంజూరు చేశారు. వారికి అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించి, వారి చదువుకు అండగా నిలవాలని అధికారులను ఆదేశించారు.

# ఆగస్టు 25 నుంచి ఇంటింటికీ ఉచితంగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

- నాలుగు విడతల్లో స్మార్ట్ కార్డుల పంపిణీ
- ఆయా రేషన్ షాపుల దుకాణాల వద్ద అందజేత
- నమూనా స్మార్ట్ రేషన్ కార్డులు విడుదల
- నాదెండ్ల మనోహర్, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి



**విజయవాడ,కలంకౌంటర్ :** ప్రజలకు సంక్షేమంతోపాటు పారదర్శకంగా కొత్త సాంకేతికతతో ఆగస్టు 25 నుంచి ఇంటింటికీ ఉచితంగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేస్తున్నామని వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. కానూరులోని సివిల్ సప్లైస్ భవన్ లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో శుక్రవారం వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ సామాన్యుడిని ఆదుకునే విధంగా నిజాయితీతో పనిచేయాలని ఉప-ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తెలియజేస్తుంటారని, ఆవిధంగా పనిచేస్తున్నామన్నారు. ఇంటింటికీ ఉచితంగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేపట్టామన్నారు. నాలుగు దశల్లో 1 కోటీ 45 లక్షల స్మార్ట్ కార్డుల పంపిణీ ఆయా రేషన్ కార్డుల దుకాణాల వద్దనే గ్రామ, వార్డు సచివాలయాల సహకారంతో పంపిణీ చేస్తున్నామన్నారు. 6,71,000 కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తున్నామని, 16,67,032 రేషన్ కార్డుల అప్లికేషన్స్ కి అప్రూవల్ ఇచ్చామని,కార్డుల జారీ నిరంతర ప్రక్రియని, ఆన్ లైన్ లో ధరఖాస్తుల ప్రక్రియ ఎప్పుడూ అందుబాటులో ఉంటుందన్నారు. రేషన్ పంపిణీ 93 శాతానికి పెరిగిందన్నారు. రేషన్ డెలివరీ లో సర్వీసు పెరిగిందన్నారు. స్మార్ట్ కార్డుల పంపిణీకి సంబంధించి సంబంధిత సిబ్బందికి శిక్షణ అందించామన్నారు. పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా అరికట్టేందుకు సాంకేతికతను ఉపయోగించి చర్యలు తీసుకుంటున్నామన్నారు. భారీ స్థాయిలో సాంకేతికతను ఉపయోగించి స్మార్ట్ కార్డులు పంపిణీ చేయడం దేశంలో బహుశా ఇదే మొదటిసారి అని అన్నారు. స్మార్ట్ కార్డుల్లో ప్రభుత్వ చిహ్నంతోపాటు కుటుంబ సభ్యుల వివరాలు, సేఫ్టీ కోసం క్యూఆర్ కోడ్, కస్టమర్ టోల్ ఫ్రీ నంబర్ కూడా ఉంటుందన్నారు. టోల్ ఫ్రీ నంబర్ 1967 కు ఎవరైనా ఎప్పుడైనా ఫోన్ చేయొచ్చన్నారు. 2 నెలలుగా స్మార్ట్ రేషన్ కార్డుల కసరత్తు చేశామన్నారు. చివరి మైలులో ఉన్న వ్యక్తికి కూడా సేవలు అందించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు. స్మార్ట్ కార్డులు రాష్ట్రం నుంచి జిల్లాకు అక్కడ నుంచి మండలాలకు, మండలాల నుంచి ఆయా రేషన్ షాపులకు బాక్స్ ల్లో భద్రంగా క్యూఆర్ కోడ్ తో చేరుస్తామన్నారు. దీనివల్ల ట్రేస్ బులిటీ సులువుగా ఉంటుందన్నారు. ఇప్పటికే ప్రతి నెలా దివ్యాంగులకు, 65 సంవత్సరాలు పైబడిన దాదాపు 16,73,000 మందికి రేషన్ ను డోర్ డెలివరీ చేస్తున్నామన్నారు. ఆగస్టు 25 నుంచి 9 జిల్లాల నుంచి ఉచిత స్మార్ట్ కార్డుల పంపిణీని ఆయా జిల్లాల్లో మంత్రులు, శాసనసభ్యులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పండుగ వాతావరణంలో ప్రారంభిస్తారన్నారు. మొదటి విడత 25.08.2025 నుంచి 9 జిల్లాల్లో విజయనగరం, విశాఖపట్నం, ఎన్టీఆర్, తిరుపతి, నెల్లూరు, శ్రీకాకుళం, ఈస్ట్ గోదావరి, వెస్ట్ గోదావరి,

- 2లో


# జైల్లో ఉన్న పీఎం, సీఎంలను తొలగించే బిల్లు.. కేజ్రీవాల్ అంశాన్ని ప్రస్తావించిన అమిత్ షా

- జైల్లో ఉన్న మంత్రులను తొలగించేందుకు కేంద్రం కొత్త బిల్లులు
- ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ వల్లే ఈ చట్టాలు తేవాల్సి వచ్చిందన్న అమిత్ షా
- కేజ్రీవాల్ రాజీనామా చేసి ఉంటే ఈ బిల్లులు అవసరం అయ్యేవి కాదని స్పష్టం
- జైలు నుంచి ప్రభుత్వాన్ని నడపడాన్ని దేశ ప్రజలు కోరుకుంటారా అని ప్రశ్న
- రాజ్యాంగ నిర్మాతలు ఇలాంటి పరిస్థితిని ఊహించలేదని వ్యాఖ్య
- ప్రజాస్వామ్యంలో నైతికతను కాపాడటం అందరి బాధ్యత అని సూచన



**న్యూఢిల్లీ, కలంకౌంటర్ :** తీవ్రమైన క్రిమినల్ ఆరోపణలతో జైలు పాలైన ప్రధాని, కేంద్ర మంత్రులు, ముఖ్యమంత్రులు లేదా రాష్ట్ర మంత్రులను పదవుల నుంచి తొలగించేందుకు ఉద్దేశించిన నూతన బిల్లుల వెనుక ఉన్న అసలు కారణాన్ని కేంద్ర హెూంమంత్రి అమిత్ షా వెల్లడించారు. ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ జైలు నుంచే ప్రభుత్వాన్ని నడిపిన ఉదంతం కారణంగానే ఈ బిల్లులను తీసుకురావాల్సి వచ్చిందని ఆయన స్పష్టం చేశారు. ఒకవేళ కేజ్రీవాల్ అరెస్ట్ అయిన వెంటనే తన పదవికి రాజీనామా చేసి ఉంటే, ఈ రోజు ఈ మార్పులు అవసరం అయ్యేవి కావని ఆయన అభిప్రాయపడ్డారు. కేరళలో జరిగిన మనోరమ న్యూస్ కాన్‌క్లేవ్‌లో అమిత్ షా

- 2లో

VAARAHI
SILKS
Threads of Luxury, Woven with love...

Patola Banaras | Kanjeevaram | Paithani | Organza | Chikankari | Soft Pattu | Muslin
Bandhini | Kanchi Tissue | Crush Tissue | Designer Tussar | Georgette | Fancy | Ikkat
VAARAHI SILKS Ph. 91000 03343 | www.vaarahisilks.com
Road No. 36, Jubilee Hills | Road No.1, Kukatpally.
SCAN TO FOLLOW US ON
INSTAGRAM FACEBOOK

వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు

స్నేహశీలి... వ్యాపారవేత్త ... మా మిత్రులు
శ్రీ వెచ్చా గుప్తా శ్రీమతి స్వాతి దంపతులకు
వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు
నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో వుండాలని
భగవంతుడిని ప్రార్థిస్తూ...
మిత్ర బృందం
మచిలీపట్నం

# కరకట్టను ప్రత్యేక శ్రద్ధతో పర్యవేక్షించాలి - ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్





**మోపిదేవి,కలంకౌంటర్ :** దివిసీమకు కృష్ణానది వరద ఉధృతి కొనసాగుతున్న నేపథ్యంలో కరకట్టను అధికారులు ప్రత్యేక శ్రద్ధతో పర్యవేక్షించాలని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ స్పష్టం చేశారు. శుక్రవారం మోపిదేవి మండలం ఉత్తర చిరువోల్లంకలో ఔట్ ఫాల్ స్లూయిజును ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ పరిశీలించారు. ప్రకాశం బ్యారేజ్ వద్ద నుంచి ఐదు లక్షలకు తగ్గకుండా వరద కొనసాగుతున్న పరిస్థితిలో అధికారులు అప్రమత్తంగా పని చేయాలని సూచించారు. ఆయన వెంట ప్రాజెక్టు కమిటీ దేవనబోయిన వెంకటేశ్వరరావు, ఇరిగేషన్ డీఈఈ బీబీఎస్ గణపతి, టీడీపీ మండల అధ్యక్షులు నడకుదుటి జనార్ధనరావు, జనసేన మండల అధ్యక్షులు, పీఏసీఎస్ అధ్యక్షులు పూషడపు రత్నగోపాల్, బాదర్ల లోలాక్షు నాయుడు, కోలపల్లి శ్రీవర్ష, కోసూరు శివాజీ, మెరకనపల్లి నరేష్, కృష్ణాంజనేయులు, కూరేటి రాఘవ తదితరులు పాల్గొన్నారు.

# రఘు సినిమా ఫస్ట్ లుక్ ను ఆవిష్కరించిన హీరో ఆకాష్ జగన్నాథ్






**హైదరాబాద్,కలంకౌంటర్ :** శ్రీ అన్నపూర్ణ క్రియేషన్స్ పతాకంపై తల్లాడ శ్రీనివాస్, తల్లాడ సాయికృష్ణ నిర్మాతలుగా కె. సాయి కిషోర్ దర్శకత్వంలో రూపొందుతున్న "రఘు" సినిమా ఫస్ట్ లుక్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి యువహీరో ఆకాష్ జగన్నాథ్, ప్రముఖ నిర్మాత తుమ్మలపల్లి రామసత్యనారాయణ పాల్గొని సినిమా ఫస్ట్ లుక్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హీరో ఆకాష్ జగన్నాథ్ మాట్లాడుతూ... ఇది ఒక ప్రత్యేకమైన సందర్భం. 'సినిమా టైటిల్' అంటే ఒక పేరు మాత్రమే కాదు, ప్రేక్షకులకు సినిమా చూడాలనే ఆసక్తిని పెంచే తొలిమెట్టు. నా చేతులమీదుగా ఈ రఘు సినిమా టైటిల్ ఫస్ట్ లుక్ లాంచ్ కావడం నాకు చాలా సంతోషంగా ఉంది. ఈ సినిమా మంచి విజయం సాధించాలని కోరుకుంటూ, నిర్మాతలు తల్లాడ సాయికృష్ణకి, చిత్ర యూనిట్‌కు నా శుభాకాంక్షలు. తుమ్మలపల్లి రామసత్యనారాయణ మాట్లాడుతూ... మా శిష్యుడు యువ దర్శకనిర్మాత తల్లాడ సాయికృష్ణ ప్రొడ్యూసర్ గా రఘు సినిమా ప్రారంభిస్తున్నారు. మంచి మనసుతో ఈ సినిమా ఫస్ట్ లుక్ ను ఆవిష్కరించిన ఆకాష్ కి నా అభినందనలు. ఈ సినిమా విడుదలై నిర్మాతకి దర్శకుడికి నటీనటులకు మంచి పేరు రావాలని ఆశిస్తున్నాను. నిర్మాత తల్లాడ సాయి కృష్ణ మాట్లాడుతూ ఈ రఘు సినిమా మా అన్నపూర్ణ క్రియేషన్స్ బ్యానర్ లో వస్తున్న 9వ సినిమాగా రాబోతుంది. మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు మా టీం అందరం కలిసి నిర్మాత తుమ్మలపల్లి రామసత్యనారాయణ ఆశీస్సులతో యువ హీరో ఆకాష్ జగన్నాథ్ చేతుల మీదుగా ఈ సినిమా ఫస్ట్ లుక్ ఆవిష్కరణ జరిగింది. ఇందులో దాదాపు అందరూ కొత్తవాళ్లే నటిస్తున్నారు. ఈ కార్యక్రమంలో చిత్ర దర్శకులు కె. సాయికిషోర్, హీరోలు మహేష్ కోట, మహేష్ తారక్, హీరోయిన్ కరిష్మా, నటులు 'బంగ్లా' వెంకట్, రాందాసు భీంపాగా, జినక ప్రశాంత్, సినిమాటోగ్రాఫర్ కార్తీక్ రోషన్, మ్యూజిక్ డైరెక్టర్స్ ఏజె సంధ్యావర్షిణి–వి.ఆర్.ఎ. ప్రదీప్, డైలాగ్ రైటర్ ఎం.ఎస్. కాంత్, కోప్రొడ్యూసర్ ఉదిత్ సాయి , చిత్ర యూనిట్ పాల్గొన్నారు.

# మర్యాద పూర్వక కలయిక



**బాపట్ల,కలంకౌంటర్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వైస్ చైర్మన్ , మేనేజింగ్ డైరెక్టర్ సిహెచ్ ద్వారకా తిరుమల రావు శుక్రవారం బాపట్ల పట్టణానికి విచ్చేయగా స్థానిక ఆర్టీసీ డిపో వద్ద జిల్లా ఎస్పీ తుషార్ డూడి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసారు.





ఎన్ డి ఎ ఉపరాష్ట్రపతి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాధాకృష్ణన్‌కు సీఎం చంద్రబాబు మద్దతు తెలిపారు. –న్యూఢిల్లీ,కలంకౌంటర్ :

# తిరుపతిలో ఘనంగా మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు..





**తిరుపతి,కలంకౌంటర్ :** జనసేన పార్టీ ఆధ్వర్యంలో పద్మ విభూషణ్ డాక్టర్ మెగాస్టార్ చిరంజీవి 70వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తిరుపతి శాసనసభ్యులు ఆరణి శ్రీనివాసులు హాజరయ్యారు. మెగా అభిమానులు, జనశ్రేణులతో కలసి ఎమ్మెల్యే బర్త్డే కేకును కట్ చేసి, అన్న వితరణ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, నగర అధ్యక్షుడు రాజారెడ్డి మాట్లాడుతూ.. ఆ కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు మెగాస్టార్ పద్మ విభూషణ్ కొణిదల చిరంజీవి పై మెండుగా ఉండాలని ప్రార్థిస్తున్నామన్నారు. మెగా కుటుంబం పై అభిమానులు చూపించే ప్రేమ, అనురాగాలే చిరంజీవి, పవన్ కళ్యాణ్ లకు శ్రీ రామ రక్షా అని వారు స్పష్టం చేశారు. ఈరోజు చిరంజీవి జన్మదినాన్ని పురస్కరించుకొని ఈ వేడుకలలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో.. బాబ్జి, సుమన్ బాబు, మునస్వామి, రాజమోహన్, ఆనంద్, జీవకోన సుధా, లక్ష్మీపతి, హేమంత్, పురుషోత్తం, సాయి, ఆది, రమేష్ నాయుడు, సుమంత్, సుధాకర్, మదు, జీవన్, శ్రావణ్, అమృత, చందు, మార్కెట్ యువరాజ్, మాధవ రావు, వెంకటేష్, శేషాద్రి, జానకిరామ్, ప్రభాకర్ రెడ్డి, కిషోర్, ఉదయ్, కృష్ణ, పవన్, ముఖేష్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# నారా లోకేష్ కు ఆహ్వానం



**విజయవాడ,కలంకౌంటర్ :** రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ను విజయవాడలో జరిగే డూండీ గణేష్ ఉత్సవ కమిటీ నిర్వహించే కార్యక్రమానికి ఆహ్వానించిన ఏపీ ఆర్యవైశ్య కార్పోరేషన్ చైర్మన్ డూండీ రాకేష్.

# అమరావతిపై అక్కసెందుకు అని వైకాపాపై మంత్రి కందుల దుర్గేష్ ఆగ్రహం

- వరదలతో మునిగేది అమరావతి కాదు ప్రజా వ్యతిరేకతతో వైకాపా పార్టీ మునిగిందన్న మంత్రి దుర్గేష్
- పార్టీ నేతలు విడిచి వెళ్తుంటే కాపాడుకోలేని వైకాపా మునిగిపోయే నావ అని విమర్శ
- అమరావతి ప్రతిష్టతో ఆడుకుంటే మీకు భవిష్యత్ లో 11 సీట్లు కూడా రావని హెచ్చరిక
- దమ్ముంటే రాజధానిలో పర్యటించి అమరావతి మునిగిపోయిందని నిరూపించాలని సవాల్



**అమరావతి,కలంకౌంటర్ :** అమరావతి రాజధాని వరదల తాకిడికి మునిగిపోయిందని గత కొన్ని రోజులుగా వివిధ సామాజిక మాధ్యమాల్లో వైసీపీ చేస్తున్న ప్రచారాన్ని మంత్రి కందుల దుర్గేష్ శుక్రవారం ఒక ప్రకటనలో ఖండించారు. వరదలతో మునిగేది అమరావతి కాదు సార్వత్రిక ఎన్నికల్లో, ఇటీవల జరిగిన ఒంటిమిట్ట, పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో ప్రజా వ్యతిరేకతతో వైకాపా పార్టీ మునిగిందని మంత్రి దుర్గేష్ అన్నారు. ఆది నుండి అమరావతి రాజధానిపై అక్కసుతో ఉన్న వైకాపా నేతలు గతేడాది బుడమేరు వరదల ఫోటోలను, వీడియోలను చూపించి అమరావతి మునిగిందని ప్రజల్లో అపోహలు సృష్టించారు.గడిచిన ఐదేళ్లలో అమరావతిని ముంచేందుకు కుట్ర చేశారని గుర్తుచేశారు. ఐదేళ్ల జగన్ పాలనలో అమరావతిని నామ–రూపాల్లేకుండా చేయాలని ప్రయత్నించారు. అమరావతిని స్మశానంతో, ఎడారితో పోల్చి చెప్పారు. ఇవేవీ వర్కవుట్ కాకపోవడంతో తాజాగా కురుస్తున్న వర్షాలతో అమరావతి మునిగిపోయిందని పదే పదే విషం చిమ్ముతూ ఫేక్ ప్రచారం చేస్తున్నారు. ప్రజలను భయభ్రాంతులను చేసేలా కొండవీటి వాగు, ప్రకాశం బ్యారేజీ గేట్లు పనిచేయడం లేదని, పొన్నారు, విజయవాడ నగరాన్ని వరద నీరు ముంచెత్తనుందని తప్పుడు ప్రచారానికి తెరదీశారని విమర్శించారు. ఇది ఎంత వరకు సమంజమని మంత్రి దుర్గేష్ వైసీపీని ప్రశ్నించారు. అమరావతి రాజధాని పరిధిలోని ప్రజల బాగోగులు వైకాపాకు పట్టవా అని నిలదీశారు. దమ్ముంటే రాజధానిలో స్వయంగా పర్యటించి ఎక్కడ అమరావతి మునిగిపోయిందో చూపించాలని సవాల్ విసిరారు. భవిష్యత్ లో కూడా వరదలు వస్తే రాజధాని ప్రాంతంపై ప్రభావం పడకుండా కొండవీడు ఎత్తిపోతల పథకాన్ని సీఎం చంద్రబాబునాయుడు నిర్మించిన విషయం వైకాపా మర్చిపోయిందా అని మంత్రి దుర్గేష్ నిలదీశారు. అమరావతి అత్యంత అనువైన ప్రాంతమని, సురక్షితమైన ప్రాంతమని, ఎంత భారీ వర్షాలకు, వరదలకు కూడా మునగదు అని తెలిసి కూడా రాజకీయ స్వార్థంతో పొలాల్లో ఉన్న వర్షపు నీటిని జూమ్ చేసి రాజధాని మునిగిపోయిందని దుష్ప్రచారం చేస్తే ప్రజలు నమ్ముతారని భ్రమ పడుతున్నారా అని ప్రశ్నించారు. నవ్యాంధ్ర రాజధానిని విచ్ఛిన్నం చేయాలని ప్రయత్నిస్తే 11కే పరిమితం అయ్యారనే విషయం మర్చిపోయారా అని ఎద్దేవా చేశారు. అమరావతి మునిగిపోయిందన్న మీ కల కల్లలుగానే మిగిలిపోతుందన్నారు. మీరెలాగూ ప్రజల్లోకి రారు, కనీసం మీ నేతలనైనా పంపించి హైకోర్టు, శాసనసభ్యులు, మండలి సభ్యుల భవనాలకు వెళ్లే దారులు, సీడ్ యాక్సెస్ రోడ్డు,ఆలిండియా సర్వీస్ ఉద్యోగుల భవన సముదాయాలు, గ్రూప్ డీ ఉద్యోగుల భవనాల పరిసరాల్లో పర్యటించి వాస్తవం తెలుసుకోవాలని సూచించారు. అమరావతి ప్రతిష్టతో ఆడుకుంటే మీకు భవిష్యత్ లో 11 సీట్లు కూడా రావని హెచ్చరించారు. వైసీపీ హయాంలో రోడ్లు నరకానికి రహదారాలుగా మారాయని, అడుగడుగున గుంతలతో ప్రయాణీకులు రోడ్డెక్కాలంటే భయపడే పరిస్థితి ఉండేదని, కనీసం తట్టెడు మట్టి కూడా వేసిన పాపాన పోలేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రోడ్లను నాగరికతను చిహ్నంగా భావించి తాత్కాలికంగా గుంతలను పూడ్చే కార్యక్రమం చేపట్టి గుంతల రహిత ఆంధ్రప్రదేశ్ కు బాటలు వేసిందన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి చూసి ఓర్వలేకపోతున్నారని విమర్శించారు. 40 శాతం ఓటు షేర్ వచ్చిందని చెప్పుకునే వైసీపీకి ప్రజల కష్టాలు పట్టవా అని ప్రశ్నించారు. అసెంబ్లీకి వచ్చి ప్రజల సమస్యలపై మాట్లాడే ధైర్యం లేని వైసీపీ సామాజిక మాధ్యమాల ద్వారా ఫేక్ ప్రచారం చేస్తుందన్నారు.

# ఆగస్టు 25 నుంచి ఇంటింటికీ ఉచితంగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

(మొదటిపేజీ తరువాయి)

కృష్ణా జిల్లాలు, రెండో విడత 30.08.2025 నుంచి 4 జిల్లాలు చిత్తూరు, కాకినాడ, గుంటూరు, ఏలూరు, మూడో విడత 06.09.2025 నుంచి 5 జిల్లాలు అనంతపురం, అల్లూరి సీతారామ రాజు, పార్వతీపురం మన్యం, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ, అనకాపల్లి, నాలుగో విడత 15.09.2025 నుంచి 8 జిల్లాలు బాపట్ల, పలనాడు, వైఎస్సార్ కడప, అన్నమయ్య, శ్రీ సత్య సాయి, కర్నూలు, నంద్యాల, ప్రకాశం జిల్లాల్లో స్మార్ట్ కార్డుల పంపిణీ చేపట్టనున్నారన్నారు. గ్రామ/వార్డు స్థాయిలో యాప్ ఏర్పాటు చేసామని అంతేకాకుండా డాష్ బోర్డు ద్వారా స్మార్ట్ కార్డు వివరాలు కూడా చూడొచ్చన్నారు. వలస వెళ్లిన వారు నమోదు చేసుకున్న రేషన్ షాపు వద్దనే స్మార్ట్ కార్డు తీసుకోవాలని, ఇప్పటికే రేషన్ ను ఎక్కడైనా తీసుకునే విధంగా పోర్టబులిటీ చేయడం జరిగిందన్నారు. నాలుగు విడతల్లో పంపిణీ చేసేవిధంగా ప్లాన్ చేయడం జరిగిందని, ఏవిధమైన ఆలస్యం లేకుండా పంపిణీకి చర్యలు చేపట్టామని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. కార్యక్రమంలో సివిల్ సప్లైస్ ఎక్స్ అఫీషియో సెక్రటరీ సౌరవ్ గౌర్ పాల్గొన్నారు.

# జైల్లో ఉన్న పీఎం, సీఎంలను తొలగించే బిల్లు.. కేజ్రీవాల్ అంశాన్ని ప్రస్తావించిన అమిత్ షా

(మొదటిపేజీ తరువాయి)

మాట్లాడుతూ, దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన 75 ఏళ్లలో ఎప్పుడూ ఇలాంటి పరిస్థితి ఎదురుకాలేదని గుర్తుచేశారు. "ఒక ముఖ్యమంత్రి జైల్లో ఉండి ప్రభుత్వాన్ని నడపాలని దేశ ప్రజలు కోరుకుంటున్నారా? ఇది ఎలాంటి చర్చో నాకు అర్థం కావడం లేదు. ఇది పూర్తిగా నైతికతకు సంబంధించిన ప్రశ్న" అని ఆయన వ్యాఖ్యానించారు. రాజ్యాంగాన్ని రూపొందించిన సమయంలో, జైలుకు వెళ్లిన వారు కూడా పదవుల్లో కొనసాగుతారని ఎవరూ ఊహించి ఉండరని ఆయన అభిప్రాయపడ్డారు. తీవ్రమైన క్రిమినల్ ఆరోపణలపై వరుసగా 30 రోజుల పాటు అరెస్ట్ లేదా నిర్బంధంలో ఉన్న ప్రజాప్రతినిధులను పదవుల నుంచి తొలగించేందుకు కేంద్ర ప్రభుత్వం బుధవారం పార్లమెంటులో మూడు బిల్లులను ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో అరవింద్ కేజ్రీవాల్ అరెస్ట్ అయ్యాక, రాజీనామా చేసేందుకు నిరాకరించిన విషయాన్ని అమిత్ షా ఈ సందర్భంగా ప్రస్తావించారు. "ఒక ముఖ్యమంత్రి జైలు నుంచి పాలన సాగించిన ఘటన జరిగింది. మరి రాజ్యాంగాన్ని సవరించాలా, వద్దా? గతంలో బీజేపీ ప్రభుత్వాలు కూడా అధికారంలో ఉన్నాయి, కానీ మాకు ఎప్పుడూ ఇలాంటి పరిస్థితి ఎదురుకాలేదు" అని అమిత్ షా పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో రాజ్యాంగ నైతికతను కాపాడాల్సిన బాధ్యత అధికార, ప్రతిపక్ష పార్టీలు రెండింటిపైనా ఉంటుందని ఆయన అన్నారు.

# బిజెపి రాష్ట్ర కార్యదర్శిగా బొడ్డు నాగలక్ష్మి



**తిరువూరు,కలంకౌంటర్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు వివియన్ మాధవ్ జి ఈ రోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీని ప్రకటించారు. ఈ కమిటీలో విజయవాడకు చెందిన బొడ్డు నాగలక్ష్మి ని రాష్ట్ర కార్యదర్శిగా నియమిస్తున్నట్లు ప్రకటించడంతో ఎన్టీఆర్ జిల్లా వ్యాప్తంగా ఆమె అభిమానులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. ఆమె భారతీయ జనతా పార్టీలో సాధారణ కార్యకర్తగా తన ప్రస్థానాన్ని ప్రారంభించి అనంతరం ఎస్సీ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యురాలుగా మరియు తెలంగాణ ఇన్చార్జిగా పనిచేయడం, కార్యకర్తలతో మమేకం అవ్వడం లో ఆమె ఎప్పుడూ ముందుంటారు. ఆమె పనితీరును గమనించిన బిజెపి అధిష్టానం ఆమెకు రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యతలు ఇవ్వడం ద్వారా కష్టపడే వారికి పార్టీ లో న్యాయం జరుగుతుందని, ముఖ్యంగా భారతీయ జనతా పార్టీలో క్రియాశీలకంగా పని చేస్తున్న కార్యకర్తలకు ఇది స్ఫూర్తిదాయకమని జిల్లాలో పలువురు భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు. అదే విధంగా బొడ్డు నాగలక్ష్మి కి తిరువూరు నియోజకవర్గంతో మంచి అనుబంధ ఉండటం వలన తిరువూరు నియోజవర్గ నాయకులు కార్యకర్తలు ఈ సందర్భంగా ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# వినాయక చవితి వ్రత కల్పం పుస్తకం ఆవిష్కరణ నా అదృష్టం

## –కడప సివిల్ జడ్జి బాబా ఫక్రుద్దీన్




**కడప,కలంకౌంటర్ :** వినాయక చవితి వ్రత కల్పం పుస్తకం నేను ఆవిష్కరించడం నా అదృష్టంగా భావిస్తున్నానని కడప సివిల్ జడ్జి బాబా ఫక్రుద్దీన్ అన్నారు. కడప నగరంలో దివ్యాంగుల & బధిరుల పాఠశాల కడప నందు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం , ప్రభుత్వ ఉద్యోగుల అధ్యక్షతన ఏర్పాటు చేసిన వికలాంగుల అవేరేనెస్ , కల్చరల్ కార్యక్ర మాలలో నైపుణ్యం చెందిన రాష్ట్ర స్థాయి విద్యార్థిని, విద్యాయులచే అవేరేనెస్ & మోటివేషన్ కార్యక్రమంలో కడప సివిల్ జడ్జి (లీగల్ సర్వీస్ ఆధారిటీ) వినాయక చవితి వ్రతకథా విధానం పుస్తకం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జడ్జి పకృద్దీన్ మాట్లాడుతూ అతి త్వరలో జరుగుచున్న వినాయక చవితి సందర్భంగా కలం కౌంటర్ దినపత్రిక అధినేత రవికుమార్ ఈ పుస్తకం ముద్రించి ప్రజలలో భక్తి భావం పెంచడం సంతోషదాయకము అన్నారు. ఈ పుస్తకం నా చేతు ల మీదుగా ఆవిష్కరణ కడప నగరం మత సామరస్యానికి ప్రతీక అని తెలిపారు. ఈ కార్యక్రమం వాసవి క్లబ్స్ ఇంటర్నే షనల్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమంలో జిల్లా గవ ర్నర్..ముచ్చర్ల రాధాకృష్ణ, మాజీ వైస్ గవర్నర్, క్లబ్ గౌరవ అధ్యక్షులు పడుచూరి వెంకటేశ్వర్లు,క్లబ్ అధ్యక్షులు దరిశా శ్రీనివాసులు, కోశా ధికారి మాడిశెట్టి నారాయణ, లేపూరి మహేష్, కాంబోజి తేజ, గుడుగుంట్ల లక్ష్మయ్య, నారాయణ సురేష్, మునగా రాఘవ, వెల్ఫేర్ ఆఫ్ డిఫరెంట్లి కో ఆర్డినేటర్.. అర్ వీ కృష్ణ కిషోర్ , రాయపురెడ్డి పాల్గొన్నారు.

# మాజీమంత్రి శిద్దా నివాసంలో వైభవంగా వరలక్ష్మి వ్రత వేడుకలు

● శ్రావణమాసం శుక్రవారం సందర్భంగా ఒంగోలు లోని వారి నివాసంలో రాష్ట్ర మాజీమంత్రి శిద్దా రాఘవరావు శ్రీమతి లక్ష్మీ పద్మావతి, ఆధ్వర్యంలో శ్రీ వరలక్ష్మి వ్రత వేడుకలు వైభవంగా నిర్వహించారు.







**ఒంగోలు, కలంకౌంటర్ :** వరలక్ష్మి వ్రతం పునస్కరించుకొని లక్ష్మీదేవిని శ్రీ వరలక్ష్మి దేవి గా సర్వాంగ సుందరంగా అలంకరించారు. శిద్దా లక్ష్మి పద్మావతి భక్తిశ్రద్ధలతో అమ్మవారిని బంగారు, ఆభరణాల అలంకారంలో సాక్ష్యాత్తూ వరాలిచ్చే వరలక్ష్మి మాతగా భక్తులకు దర్శనం భాగ్యం కలిగించారు..వేద పండితులు నేలబోట్ల రామకృష్ణ శాస్త్రి ఆధ్వర్యంలోమాజీ మంత్రి శిద్దా రాఘవరావు లక్ష్మి పద్మావతి దంపతులు,శిద్దా సుధీర్ కుమార్ దంపతులు, మన్యం సునీత, ప్రత్యేక పూజలు నిర్వహించారు. పద్మావతి అమ్మవారికి పసుపు కుంకుమ,స్వర్ణ ఆభరణాలు,పట్టు చీర, కలువ పుష్పాలు,కదంబ పుష్పాలు, సమర్పించారు.శ్రీ వరలక్ష్మి వ్రత వేడుకలకు మహిళలు పెద్ద ఎత్తున హాజరై అమ్మవారి దర్శనం చేసుకున్నారు. లక్ష్మి పద్మావతి ఆధ్వర్యంలో భక్తులు ఆలపించిన అమ్మవారి భక్తి పాటలతో శ్రీ వరలక్ష్మి వ్రత వేడుకలు ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. అనంతరం శ్రీ వరలక్ష్మి వ్రతానికి విచ్చేసిన మ-ుత్తైదువులకు శిద్దా లక్ష్మీ పద్మావతి వారి కోడలు శిద్దా శృతి, కుమార్తె మన్యం సునీత,మనవరాలు శిద్దా ఆరాధ్య స్వయంగా అమ్మవారి తీర్థప్రసాదాలు,పసుపు కుంకుమలు ముత్తైదువులకు అందచేసారు. వేద పండితులు శిద్దా రాఘవరావు దంపతులకు,శిద్దా సుధీర్ కుమార్ దంపతులకు,మన్యం సునీత లకు వేద ఆశీర్వదాలు, తీర్థప్రసాదాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు ఎమ్.ఎల్.ఏ దామచర్ల జనార్దన్ సతీమణి శ్రీమతి దామచర్ల నాగ సత్యలత గారు శిద్దా కుటుంబ సభ్యులు,ఉమ్మడి ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు, ఒంగోలు, చీమకుర్తి,దర్శి కి చెందిన వాసవి మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రతిభకు పేదరికం అడ్డు కాకూడదు




**మచిలీపట్నం,కలంకౌంటర్ :** ప్రభుత్వ కళాశాలలో చదువుతున్న ప్రతిభ కలిగిన ఇంటర్మీడియట్ విద్యార్థులకు 2024 25 సంవత్సరానికి ?4,50,000 ఆర్థిక సహాయాన్ని అందించిన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్ సంస్థ సేవలు ఆదర్శప్రాయం అని మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్ అన్నారు. స్థానిక లేడీ యాంప్తిల్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో గత సంవత్సరం 45 మంది విద్యార్థులు కు 4,50,000 నేరుగా ఖాతాల్లో జమ చేసిన సందర్భంగా సంస్థ ప్రతినిధులు కు అభినందన సభ జరిగింది. ప్రతి సంవత్సరం ఈ సంస్థ ఆధ్వర్యంలో కేవలం ప్రభుత్వ కళాశాలలో చదువుతున్న మెరిట్ విద్యార్థులను, పేద విద్యార్థులను ,తల్లి తండ్రి లేని విద్యార్థులను ఎంపిక చేసి ఆర్థిక సహాయం అందించడం వారికి ఎంతో వేసులపాటు కల్పిస్తున్నారని విజయవాడ స్టోర్ హెడ్ అర్జున్ అన్నారు. ప్రతి వ్యాపార సంస్థ తమ లాభంలో కొంత శాతం పేద విద్యార్థుల విద్య కోసం వినియోగించాలని అన్నారు. తగిన ఆర్థిక సహాయం లేకపోవడం వల్ల ఎందరో ప్రతిభ కలిగిన విద్యార్థినిలు తమ చదువును కొనసాగించలేకపోతున్నారని అది సమాజానికి మంచిది కాదని మచిలీపట్నం స్టోర్ హెడ్ నస్వి అన్నారు. ప్రతి ఒక్కరు పేదరికంలో విద్యార్థులను ఎంపిక చేసుకొని చదివించి వారిని జీవితం నిలబెట్టాలని ప్రిన్సిపాల్ పి లక్ష్మి అన్నారు. ఈ కార్యక్రమం లో ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారి లంకిశెట్టి హరి బాబు, టీడీపీ టౌన్ ప్రెసిడెంట్ లోగిశెట్టి స్వామి, మాలబర్ మేనేజర్ లు ఖాసీం, మణికంఠ అధ్యాపకులు విజయశ్రీ, సాజిదా సుల్తానా, రమణ, సురేష్ తదితరులు పాల్గొన్నారు

# ముడా చైర్మన్ పదవికి 'మట్టా' రాజీనామా



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** మచిలీపట్నం అర్బన్ డవలప్మెంట్ అధారిటీ (ముడా) చైర్మన్ మట్టా ప్రసాద్ తన పదవికి రాజీనామా చేశారు. బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఆయన నియమితులయ్యారు. ఒక వ్యక్తి రెండు పదవుల్లో కొనసాగరాదన్న పార్టీ సిద్ధాంతం ప్రకారం ఆయన ముడా చైర్మన్ పదవికి రాజీనామా చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక పొత్తులో భాగంగా మట్టా ప్రసాద్ ను ముడా చైర్మన్ పదవి వరించిన సంగతి తెలిసిందే.

# ప్రత్యేక బృందాలతో విస్తృత తనిఖీలు..

● ఎరువుల సరఫరాపై నిరంతర నిఘా.. ● పక్కదోవకు ఆస్కారం లేకుండా పకడ్బందీ చర్యలు ● జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**విజయవాడ,కలంకౌంటర్ :** జిల్లాలో యూరియా, ఇతర ఎరువుల సరఫరాపై నిరంతర నిఘాతో అప్రమత్తంగా ఉండాలని.. పక్కదోవ పట్టేందుకు ఆస్కారం లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని, ప్రత్యేక బృందాలతో విస్తృత తనిఖీలు చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. ఎరువుల సరఫరాపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు కింజరాపు అచ్చెన్నాయుడు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులతో కలిసి శుక్రవారం అన్ని జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు తదితరులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీసీకి కలెక్టర్ లక్ష్మీశ కలెక్టరేట్ నుంచి హాజరయ్యారు. ఎరువులు సమృద్ధిగా అందుబాటులో ఉన్న నేపథ్యంలో ఎక్కడా పక్కదారి పట్టకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మంత్రివర్యులు, సీఎస్ దిశానిర్దేశం చేశారు. కృత్రిమ కొరత సృష్టించినా, దారి మళ్లించినా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. వీసీ అనంతరం కలెక్టర్ లక్ష్మీశ అధికారులతో మాట్లాడుతూ ఎరువులకు కొరత రాకుండా ప్రభుత్వం పటిష్ట ప్రణాళికలను అమలుచేస్తోందన్నారు. ప్రత్యేక బృందాలు విస్తృత స్థాయిలో తనిఖీలు నిర్వహించాలని.. పరిశ్రమలు, రవాణా శాఖల అధికారులతోనూ సమన్వయం చేసుకోవాలని సూచించారు. రైతులు అవసరం మేరకు మాత్రమే ఎరువులు తీసుకునేలా, నానో యూరియా, ఇతర నానో ఎరువులపైనా పొలం పిలుస్తోంది కార్యక్రమాల్లో అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో ప్రస్తుతం 4,786 మెట్రిక్ టన్నుల యూరియాతో పాటు డీఏపీ, ఎంవోపీ, ఎస్ఎస్పీ కాంప్లెక్స్.. ఇలా మొత్తం 21,374 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. వ్యవసాయ అధికారుల సూచనల మేరకే ఎరువులను సరైన విధంగా వినియోగించాలని, అవసరానికి మించి తీసుకోకుండా అవగాహన కల్పించాలని సూచించారు. ఎరువులు సరఫరాపై ఫిర్యాదులు లేదా సమాచారం అందించేందుకు కలెక్టరేట్లో 91549 70454 నంబరుతో కంట్రోల్ రూమ్ అందుబాటులో ఉందని, ఈ నంబర్ ను ఎరువులు దుకాణాలు, సొసైటీల వద్ద తప్పనిసరిగా ప్రదర్శించి, అవగాహన కల్పించాలన్నారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి డీఎంఎఫ్ విజయకుమారి తదితరులు పాల్గొన్నారు.

# మెగాస్టార్ జన్మ దిన వేడుకలు




**మచిలీపట్నం,కలంకౌంటర్ :** మచిలీపట్నం జనసేన పార్టీ కార్యాలయంలో మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు జనసేన పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మెగాస్టార్ చిరంజీవి అంచలంచలుగా ఎదిగి వెండితెర శిఖరాన్ని చేరుకున్నారని సినీ రంగంలో చిరంజీవికి ప్రత్యేకమైన స్థానం ఉందని అన్నారు . చిరంజీవి తన సినిమాల ద్వారా సమాజానికి విలువలను ఇచ్చే సందేశాన్ని తెలిపారని సేవారంగంలో తనదైన శైలిలో బ్లడ్ బ్యాంక్ ఐ బ్యాంకు స్థాపించి లక్షలాదిమందికి ప్రాణదానాన్ని కంటిచూపును అందించారన్నారు.




# ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డిపై అమిత్ షా తీవ్ర వ్యాఖ్యలు

● ఉపరాష్ట్రపతి ఎన్నికల వేళ వేడెక్కిన రాజకీయాలు ● జస్టిస్ సుదర్శన్ రెడ్డి నక్సలిజానికి మద్దతిచ్చారని అమిత్ షా తీవ్ర ఆరోపణ ● ఆయన ఇచ్చిన సల్వా జుడుం తీర్పు వల్లే నక్సలిజం పెరిగిందని వెల్లడి ● ఆ తీర్పు లేకపోతే 2020 నాటికే నక్సలిజం అంతమయ్యేదని వ్యాఖ్య ● సుప్రీంకోర్టు వేదికను కాంగ్రెస్ ●దుర్వినియోగం చేసిందని విమర్శ




**న్యూఢిల్లీ, కలంకౌంటర్ :** ఉపరాష్ట్రపతి ఎన్నికల వేళ రాజకీయాలు వేడెక్కాయి. విపక్ష ఇండియా కూటమి అభ్యర్థి, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డిపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా సంచలన ఆరోపణలు చేశారు. సుదర్శన్ రెడ్డి తన తీర్పు ద్వారా నక్సలిజానికి పరోక్షంగా ఊతమిచ్చారని, ఆయన నక్సలిజం మద్దతుదారు అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం ఢిల్లీలో జరిగిన మనోరమ న్యూస్ కాన్క్లేవ్లో అమిత్ షా మాట్లాడుతూ, "జస్టిస్ సుదర్శన్ రెడ్డి నక్సలిజానికి సహకరించిన వ్యక్తి. ఆయన ఇచ్చిన సల్వా జుడుం తీర్పు వల్లే దేశంలో నక్సల్ ఉగ్రవాదం ఏళ్లపాటు కొనసాగింది. ఒకవేళ ఆ తీర్పు రాకపోయి ఉంటే, 2020 నాటికే నక్సలిజాన్ని పూర్తిగా తుడిచిపెట్టేవాళ్లం," అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ వామపక్షాల ఒత్తిడికి తలొగ్గి ఇలాంటి వ్యక్తిని అభ్యర్థిగా నిలబెట్టిందని, సుప్రీంకోర్టు వంటి పవిత్రమైన వేదికను దుర్వినియోగం చేసిందని ఆయన విమర్శించారు.

### ఏమిటీ సల్వా జుడుం తీర్పు?

ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులను ఎదుర్కోవడానికి 2005లో అప్పటి ప్రభుత్వం గిరిజన యువతతో 'సల్వా జుడుం' పేరుతో ఒక పౌర సైన్యాన్ని ఏర్పాటు చేసింది. వీరికి ఆయుధ శిక్షణ ఇచ్చి స్పెషల్ పోలీస్ ఆఫీసర్లుగా నియమించింది. అయితే, ఈ దళంపై మానవ హక్కుల ఉల్లంఘన ఆరోపణలు వెల్లువెత్తాయి. దీనిపై దాఖలైన పిటిషన్‌ను విచారించిన జస్టిస్ సుదర్శన్ రెడ్డి నేతృత్వంలోని సుప్రీంకోర్టు ధర్మాసనం 2011లో చరిత్రాత్మక తీర్పు వెలువరించింది. పౌరులకు ఆయుధాలిచ్చి ప్రభుత్వమే హింసను ప్రోత్సహించడం రాజ్యాంగ విరుద్ధమని స్పష్టం చేస్తూ సల్వా జుడుంను రద్దు చేసింది. కాగా, అధికార ఎన్డీఏ కూటమి తమ ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌ను బరిలోకి దింపిన విషయం తెలిసిందే. ఆయన తమిళనాడుకు చెందిన సీనియర్ బీజేపీ నేత.

Printed,Published and owned by Chitta Vasavidevi Printed at Rama Offset Printers, 7th ward, Ponnuru, Guntur District-522 124 Andhra Pradesh and Published at 7th ward, Ayyappa Nagar, Ponnuru-522 124, Guntur District. Andhra Pradesh. Editor : Chitta Vasavidevi. RNI No.APTEL/2016/69464, Phone No.9346935672, kalamcounter@gmail.com